

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 12-11-2025
పేజీలు: 10

## కంపు కొడుతున్న దవాఖాన పరిసరాలు..

కుభీర్, నవంబర్ 11 : నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వచ్ఛత లోపించి పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయి. దవాఖాన మెయిన్ డోర్ ముందు పిచ్చి మొక్కలు పెరిగి బంజరు దొడ్డిలా దర్శనమిస్తోంది. దవాఖాన ముందు ఏర్పాటు చేసిన బోర్డు వంగి పోయినా పట్టించుకున్న వారు లేరు. దవాఖానకు ప్రతి రోజు వచ్చే రోగులు, నెలకోసారి వచ్చే గర్భిణిలు, బాలింతలు ముక్కుమూసుకుని రావాల్సిన దుస్థితి నెలకొంది. రోగాలకు చికిత్స ఏమోగానీ ప్రజలకు రోగాలు ప్రబలేటట్టు ఉన్నాయని పేర్కొంటున్నారు. దవాఖానలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి. పేరుకే 'రౌండ్ ది క్లాక్ హాస్పిటల్' ఏనాడూ 24 గంటలు సేవలు అందించిన దాఖలాలు లేవనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో 30 వరకు గిరిజన తండాలు ఉన్నాయి. ఇక్కడ సేవలందక ప్రైవేటు ఆర్ఎంపీ, పీఎంల లను ఆశ్రయించి నష్ట పోతున్నారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఉండాల్సి ఉండగా ఒక వైద్యుడు, ఒక మేల్ స్టాఫ్ నర్సు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ దవాఖాన ఉన్నా పేదవారికి కనీస వైద్యం అందక పోవడం పట్ల ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టి సారించక పోవడం మండల ప్రజలకు శాపంగా మారింది.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి

# అన్నివేళలా సంసిద్ధం

- త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ల సాధనకు ప్రయత్నాలు
- సింగరేణిని 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదాం
- కార్మిక సంఘాల సహకారం ఎంతో అవసరం
- 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్




8లో

**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి ) :**
కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా సంసిద్ధమని, మెడికల్ అటెండెన్స్ నిబంధనలు సరళతరం చేస్తామని, సకాలంలో పదోన్నతులకు చర్యలు తీసుకుంటామని, ఉద్యోగులు, అధికారులపై విచారణలు కాలపరిమితిలో పూర్తి త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ల సాధనకు ప్రయత్నాలను తీసుకుని సింగరేణి ని 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదామని సీఎండీ ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం సిఎండి

## ఆదిలాబాద్ జిల్లాలో పదో తరగతి విద్యార్థి అదృశ్యం




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల కాలేజీలో ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఆరు రోజుల క్రితం అదృశ్యమైన పదో తరగతి విద్యార్థి ఆచూకీ ఇప్పటి వరకు లభించలేదు. అదృశ్యమైన విద్యార్థిని జాదవ్ నికేత్‌గా గుర్తించామన్నారు. నార్నూర్ మండల పరిధిలోని మహాగావ్ గ్రామవాసి అని గురుకుల అధికారులు పేర్కొన్నారు. గత కొద్ది రోజుల నుంచి తరగతులకు హాజరు కావడం లేదని, హాస్టల్‌లో కూడా ఆహారం తినడం లేదని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కుమారుడి అదృశ్యంపై నికేత్ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక హాస్టల్‌లో భద్రత పెంచాలని అధికారులను కోరారు.

# తుదిదశకు సదర్‌మాట్

సాగునీటి రంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. ప్రాజెక్టులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పొన్కల్ వద్ద సదర్మాట్ బ్యారేజీని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఇందుకోసం రూ.520 కోట్లు విడుదల చేయగా, దాదాపు 90 శాతానికి పైగా పనులు కేసీఆర్ పాలనలోనే పూర్తయ్యాయి. కేవలం కొంతమేర సివిల్ పనులతోపాటు విద్యుదీకరణ పనులు మాత్రం మొదలు కాలేదు. దీంతో కేసీఆర్ ప్రభుత్వం విద్యుదీకరణ పనులకు సంబంధించి రూ.15 కోట్లతో ప్రతిపాదనలను రూపొందించడమే కాకుండా అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించింది.



# విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

+ కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 11 ,(ప్రజాజ్యోతి) : విద్యార్థులంతా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం చించోలి (బి) సమీపంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌కు విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి, బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధులలో ముందువరుసలో నిలిచి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణం పణంగా పెట్టారని పేర్కొన్నారు. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకుంటామని తెలిపారు. స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. విద్య కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉన్న కాలంలో, మౌలానా ఆజాద్ దేశంలో విద్యా వ్యాప్తి, సమాన అవకాశాల కోసం నిరంతర కృషి చేశారని కలెక్టర్ వివరించారు. మైనార్టీ వర్గాల ఉన్నతికి, సమాజ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. విద్యార్థులు ఆయన గొప్పతనాన్ని తెలుసుకొని ఆదర్శంగా తీసుకోవాలని, ముఖ్యంగా బాలికలు విద్యను మధ్యలో ఆపివేయకుండా, మంచి ఉద్యోగాలను సాధించి సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. రాజ్యాంగం మహిళలకు అనేక హక్కులు కల్పించిందని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు బాలికల విద్యాభివృద్ధికి విస్తృత ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి అయిన ఆయన జీవితకాలం ప్రతి ఒక్కరికి విద్య అనే లక్ష్య సాధనకు కృషి చేశారని తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.దఅనంతరం ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మైనార్టీ శాఖ ఉద్యోగులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై ఉపన్యాసాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, తహసిల్దార్ రాజు, కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్స్ రహత్ నాజ్నీమ్, సుజాతా రాథోడ్, ఇతర అధికారులు, మైనార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి





భారత విద్యా వ్యవస్థకు పునా దులు వేసిన దార్శనికుడు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి గా దేశంలో ఆధునిక విద్యా వ్య వస్థకు పునాదులు వేసిన దా ర్శనికుడు భారతరత్న మౌలా నా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. మంగళవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా ఘనం గా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధి కారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆజాద్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం కలె క్టర్ మాట్లాడుతూ, మైనారిటీల విద్యా అభివృద్ధి, సంక్షేమం కో సం విశేష కృషి చేసిన ఆదర్శ మూర్తి మౌలానా ఆజాద్ సేవ లు చిరస్మరణీయమని అన్నా రు. ఆయన జయంతి సంద ర్భంగా నిర్వహిస్తున్న జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భం గా అందరికీ శు భాకాంక్షలు తె లిపారు. జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెంపు కోసం ఎ ఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ విధా నాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపా రు. జిల్లా యంత్రాంగం విద్యా ర్థుల హాజరు శాతం, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పేద కుటుంబాల వి ద్యార్థులను గుర్తించి వారికి అ వసరమైన సహకారం స్వచ్ఛం ద సంస్థల ద్వారా అందించేలా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడు మొహమ్మ ద్ అథర్ ఉల్లా మాట్లాడుతూ, చదువుతోనే భవిష్యత్తు నిర్మా ణం సాధ్యమని, తల్లిదండ్రులు విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా విద్యా రం గంలో సాధించిన విజయాలు రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి మా ట్లాడుతూ, ప్రభుత్వం మైనార్టీ ల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అ మలు చేస్తోందని తెలిపారు. అ నంతరం పలువురు కవులు, మీడియా ప్రతినిధులను కలెక్ట ర్ సన్మానించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (స్థా నిక సంస్థలు) రాజేశ్వర్, మైనా ర్టీ సంక్షేమ అధికారి ఖలీం, ఇత ర అధికారులు, నాయకులు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు నానో యూరియా పై రైతులకు అవగాహన ర్యాలీ

లక్ష్మణ చాంద, నవంబర్11 (ప్రజా జ్యోతి): యాసంగి పంటల సాగు మొదలైనందున మండల కేంద్రంలో రైతులకు బుధవారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వసంత్ రావు తెలిపారు. నానో యూరియా వలన భూ కాలుష్యం అధిక మవుతున్న వేల పరిశోధకుల సూచనల మేరకు నానో యూరియా ను రైతులు వాడి నట్లయితే దాని లాభాల గురించి రైతులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు.ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు ఉంటుందని కావున రైతులతోపాటు అధికారులు కూడా ర్యాలీలో పాల్గొనాలని తెలిపారు.

## రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలి

మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ్ భీమ్ రెడ్డి ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్



లక్ష్మణ చాంద, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : రైతులు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని నిర్మల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ్ భీమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున లక్ష్మణచాంద, రాచాపూర్, ధర్మారం,పార్పల్లి,మల్లాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వారు పండించే వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే తమ ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచులు అబ్బడి ప్రతాపరెడ్డి, బన్నెబోయిన పోశెట్టి, అడిచర్ల రవి, ఆత్మ డైరెక్టర్ సమ్మెట రవి, బిట్లింగు రజినీకాంత్, అస్గర్, చంద్రమోహన్ రెడ్డి, ఏవో వసంతరావు, ఏపీఎం నారాయణరెడ్డి, ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం త్వరగా అందేలా చూడండి



బోథ్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): వన్యప్రాణుల కారణంగా పంట నష్టపోయిన బాధిత రైతులకు తక్షణమే ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని మంగళవారం బోథ్ నేచర్ కన్జర్వేషన్ వెల్ఫేర్ సొసైటీ బోథ్ మండల తహసిల్దార్, ఎఫ్ ఆర్ వో, ఏవో ల కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ వన్యప్రాణుల దాడులలో పంట నష్టపోయిన బాధిత రైతులు నష్ట పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే అటవీ, రెవెన్యూ , వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి బాధిత రైతులకు నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని అన్నారు. కొన్నిసార్లు శాఖల మధ్య సమన్వయం లేక నష్ట పరిహారం కోసం బాధిత రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో సొసైటీ ఉపాధ్యక్షుడు దాసరి పురుషోత్తం, కోశాధికారి వెండి పృథ్వి, సభ్యులు అబ్దుల్ రావుఫ్, రమణ గౌడ్ గొడిసెల. బిక్క లక్ష్మణ్ లు కలరు.

# రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంలో సాంకేతికత ను చేరువ చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళ వారం గుడిహత్నూర్ మండలం సీతాగొందిలో జిల్లా ఉద్యా న, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమీకృ త ఉద్యాన అభివృద్ధి పథకం 2025%-%26 (హైబ్రిడ్ కూరగా యల విస్తరణ పథకం), ఆయి ల్ పామ్ సాగుపై రైతుల అవ గాహన సదస్సులో కలెక్టర్ పా ల్గొన్నారు. కూరగాయాల నర్స రీని పరిశీలించిన అనంతరం కలెక్టర్, రైతులకు సంకరజాతి కూరగాయల నాట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ, రైతు లు ఆధునిక వ్యవసాయ పద్ధ తులు పాటించి లాభదాయక పంటలు సాగు చేయాలని అ న్నారు. ఒకే పంటపై ఆధారప డకుండా బహుళ పంటల సాగు విధానాన్ని అనుసరించాల ని సూచించారు. ఇది వాతావరణ మార్పులు, పంట నష్టాల నుండి రక్షణ కల్పించడమే కా కుండా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఆ యిల్ పామ్ సాగు, సంకర జా తి కూరగాయల విస్తరణ పథ కాలు రైతులకు లాభదాయక అవకాశాలను అందిస్తున్నా యని పేర్కొన్నారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఆధుని క వ్యవసాయ పద్ధతుల అమ లుకు ప్రభుత్వం అన్ని విధాలు గా సహకరిస్తుందని, రైతులు ఈ అవకాశాలను సద్విని యో గం చేసుకోవాలని సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచే పంటలపై అవగాహన కల్పించ డమే ఈ కార్యక్రమం ప్రధాన ఉ ద్దేశమని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటలకు విస్తృత అవకాశా లు ఉన్నాయని, రైతులకు స బ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఈ పంటలకు ప్రభుత్వం నిరం తర ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, కొత్త సైన్స్ ప్రాజెక్టులను జి ల్లాకు తీసుకురావడానికి ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపు తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యా న వన శాఖ అధికారినర్సయ్య, అధికారులు, నర్సరీ యజమానులు, రైతులు, పాల్గొన్నారు.

# ప్రత్యేకలోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కోర్టు అధికారి శ్రీవాణి ఎస్పీ జానకి షర్మిల ల వెల్లడి**

**ఖానాపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నవంబర్ 15న నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయశాఖ అధికారి శ్రీవాణి జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలిపారు ఇందులో భాగంగా జిల్లాలోని నిర్మల్ బైంసా ఖానాపూర్ కోర్టులలో నిర్వహించే కోర్టు లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులతో పాటు చెక్ బౌన్స్ కుటుంబ తగాదాలు పెండింగ్ కేసులు రోడ్డు భద్రత కేసులు సివిల్ కేసులు ఇతరత్రా కేసులతోపాటు ఇరువర్గాల మధ్య స్నేహపూర్వక రాజీమార్గంతో పూర్తి చేసుకోవాలని కోరారు కేసులు పూర్తి చేసుకోవడానికి జిల్లాలోని పోలీస్ అధికారులు కక్షిదారులకు రాజి కుదిర్చి కేసులను పరిష్కరించేలా చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా కార్యదర్శి రాధిక తదితర పోలీస్



అధికారులు పాల్గొన్నారు ఖానాపూర్ కోర్టు పరిధి కేసులు సద్వినియోగం చేసుకోవాలి సిఐ అజయ్ కుమార్ ఖానాపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని ఖానాపూర్ పెంబి కడెం దస్తురాబాద్ పోలీస్ స్టేషన్లకు చెందిన కేసులు ఉన్న కక్ష దారులు ఈ అవకాశాన్ని ఈనెల 15న ఖానాపూర్ కోర్టులో జరిగే లోక్ అధాలత్ వినియోగించుకుని రాజి కుదుర్చుకోవాలని దీనికి సంబంధిత ఎస్ఐలతో సంప్రదించి పెండింగ్లో ఉన్న కేసుల్ని పూర్తి చేయించాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ కోరుతున్నారు

# నిర్మల్‌లో మౌలానా ఆజాద్ క్లాక్ టవర్ నిర్మాణానికి కృషి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 11 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక క్లాక్ టవర్ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మౌలానా ఆజా చౌక్ లోని స్మారక క్లాక్ టవర్ ముందర కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మౌలానా ఆజాద్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వాహయంలో మైనార్టీల సంక్షమానికి సముచిత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని చెప్పారు. మౌలానా ఆజాద్ క్లాక్ టవర్ నిర్మాణానికి స్థానిక డిసిసి అధ్యక్షునితో సంప్రదించి తక్షణమే నిర్మాణ పనులు పూర్తి అయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సొసైటీ జిల్లా అధ్యక్షులు వ్యవస్థాపకులు మొహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ ద్ స్మారకార్థం పలుసేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఫ్లాట్ టవర్ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఇందులో పలువురు ఆయా రాజకీయ పక్షాల నాయకులు ప్రజా ప్రతినిధులు, సొసైటీ బాధ్యులు ఉన్నారు.





# శిక్షణ నైపుణ్యాలతో ఆరోగ్య రంగ అభివృద్ధికి కృషి చేయాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆరోగ్య రంగా అభివృద్ధికి వినియోగించాలని ఉట్నూర్ స మగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యు వరాజ్ మర్మాట్ అన్నారు. మం గళవారం ఉట్నూర్ సమగ్ర గిరి జన అభివృద్ధి సంస్థ, కేర్ వి ద్యా అకాడమీ ఆర్గనైజేషన్ సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న అసిస్టెంట్ నర్స్ కోర్స్ సెంట ర్ ం యూత్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ శిక్షణలో అందిస్తున్న అంశాలను ఏకాగ్రతతో నేర్చు కోవాలని, శిక్షణకు నిబద్ధతతో హాజరై నేర్చుకున్న అంశాలను వినియోగించి ఆరోగ్య రంగ అ భివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగం లో విశిష్టమైన మార్పులు తీసు కువచ్చి ప్రజలకు మెరుగైన వై ద్య సేవలు అందించేందుకు కృ షి చేస్తుందని తెలిపారు. అనం తరం యువతకు శిక్షణ సామా గ్రిని అందజేశారు. ఈ కార్యక్ర మంలో జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజ ర్, బి.నాగభూషణ్, శిక్షణ కేం ద్రం సిబ్బంది, కేర్ విద్యా అకా డమీ ఆర్గనైజేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం

**బోథ్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు పదవ తరగతి విద్యార్థుల నుండి పరీక్ష ఫీజు పేరుతో అధికంగా వసూలు చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ బోథ్ శాఖ మంగళవారం పేర్కొన్నారు.



ఈ సందర్భంగా మండల విద్యాధికారి మహమూద్ హుస్సేన్ కు ఈ విషయమై ఏఐఎస్ఎఫ్ పరీక్ష ఫీజును అధికంగా వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 125 ఉండగా వివిధ కారణాలను చెప్పి విద్యార్థుల నుండి 700 1000 రూపాయల చొప్పున అదనంగా అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని తెలిపారు. కావున ఈ విషయంపై తగు విచారణ జరిపి ఇష్టా రీతిన వసూలు చేసిన పలు పాఠశాలలపై కడెం చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్షిఫ్, నరేష్, కార్తీక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




# మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**✦ మైనారిటీ రెసిడెన్సి స్కూల్లో ఘనంగా జయంతి ఉత్సవాలు**

**ఖానాపూర్ నవంబర్ 11( ప్రజాజ్యోతి) :** భారత స్వాతంత్ర సమరయోధుడు దేశ తొలి విద్య శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్లోని టెంరీస్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం జరిగిన జయంతి ఉత్సవాల్లో పలువురు అన్నారు ఈ సందర్భంగా మౌలానా చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు పలు అంశాలపై రాణించిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మౌలానా కలాం ఆశయ లను సూచనలు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులు పాటించాలని ఒక్క విద్య వల్లే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు విద్య యొక్క గొప్ప తనాన్ని ఈ కార్యక్రమంలో న్యాయవాదీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, జమ మస్జిద్ అధ్యక్షులు జహీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ పట్టన అధ్యక్షుడు షౌకత్ పాషా ముషీర్,బానోవాత్ గోవింద్, రహిల్,జహీర్ భాయ్, కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ అహ్మద్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పాస్పోర్ట్ ఆఫీస్ జిల్లాలో స్థాపించాలని వినతి

**ప్రభుత్వ ఆసుపత్రిలో చిల్డ్రన్ వార్డును పునర్ నిర్మించాలి**

**నిర్మల్, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో పాస్పోర్ట్ ఆఫీస్ నిర్మించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ను తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ కలిసి వినతి పత్రం అందజేశారు.పాస్పోర్ట్ కోసం ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు నిజామాబాద్ లేదా అదిలాబాద్ కి పోవడానికి చాలా ఇబ్బంది అవుతుంది కావున ఈ సమస్యను కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల వార్డును పునర్ నిర్మించాలని సరియైన సదుపాయాలు లేకపోవడంతో చిన్నపిల్లలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చిన్నపిల్లల కోసం ఒక మంచి ఐ.సీ.యూను ఏర్పాటు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ గారికి తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ఉన్న తలస్మియా రోగులకు సెలైన్ వాష్ రక్తపు పరికరం ఉన్న అది వాడటం లేదని దానికోసం టెక్నీషియన్ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం సంగం గౌరవ అధ్యక్షులు, హబీబ్ జిలాని సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ ,లీగల్ అడ్వైజర్ వసీం షకిల్ తదితర సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**యఖానాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి):** ఖానాపూర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రత్న గ్రహీత, దేశ తొలి విద్యామంత్రి, మాజీ ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చుకున్నారు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌలానా ఆజాద్ భారత విద్యా వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడని విద్యారంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిన దూరదృష్టి గల నాయకుడనిల ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, మాజీ మున్సిపల్ వైస్



చైర్మన్ కావాలి సంతోష్, మైనార్టీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషాజమా మస్జిద్ అధ్యక్షులు జహీర్ అహ్మద్ ఉపాధ్యక్షులు ముషీర్, మాజీ ఎంపీటీసీ జంగిలి శంకర్,మడిగేలా గంగాధర్ కడర్ల గంగ నర్సయ్య జన్నారపు శంకర్, నాయకులు శ్యామ్, యునుస్, భూక్య గోవింద్, రవి, శేషాద్రి, రాహిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ 18000 అమలు చేయాలి

**✦ ఎన్నికల హామీ ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలి**

**✦ ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి**

**నిర్మల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):** నిర్మల్ కేంద్రంలో ఈ రోజు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సిఐటి 2వ మహాసభలు ప్రారంభం కావడం జరిగింది. కామ్రేడ్ గంగమణి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు అనంతరం మాహసభల ముఖ్య అతిథి కామ్రేడ్ జయలక్ష్మి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నము.జిల్లాలో గత 35 ఏండ్లుగా కార్మికులు, స్కీం వర్కర్స్ సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన సంఘం సీఐటీయూ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలు పెంచి కార్మికులపై భారాలు వేసి, పెట్టుబడి దారులకు మేలుచేస్తున్నారని అన్నారు.జులై 9 న దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో 25 కోట్ల మంది పాల్గొన్నారని, ఇప్పటికి అయిన కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరవాలని అన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, సెకండ్ ఏఎన్ఎమ్ స్కావెంజర్స్, బీడీ కార్మికులు, పట్టణ ఆర్పీలు, మెడికల్ డిపార్ట్మెంట్లో ఉన్న కార్మికులు వేతనాలు రెగ్యులర్ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.కార్మికులు హక్కుల కోసం పోరాడుతున్న సీఐటీయూ జిల్లా మహాసభలు డిమాండ్ చేయడం జరిగింది. సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల లేబర్ చట్టాల 29 రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక వర్గానికి నష్టం చేసిన పరిస్థితి నెలకొంది, స్కీమ్



వర్కర్ కు కనీస వేతనం చెల్లించాల్సిన అవసరం ఉంది.స్కీమ్ వర్కర్కు ఉద్యోగ భద్రత కల్పించాలి, ఆశ,అంగన్వాడి మధ్యాహ్న భోజన స్కీం వర్గాలకు, బడ్జెట్ కేటాయించాలి.ఐసీడీఎస్ లో ఆయనకు ప్రమోషన్ ఇచ్చే దాంట్లో సీనియార్టీ దృష్టిలో పెట్టుకొని పట్టణాల్లో ఏ వార్డులో నివాసముంటున్న అయ్యాలకు అయినా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్, అధ్యక్షులు గంగామణి, కోశాధికారి లలిత, సీఐటీయూ ఉపాధ్యక్షులు కిషన్ కుమార్, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శైలజ, గౌరవ అధ్యక్షులు రాజమణి, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా సుజాత, పట్టణ ఆర్పీలు జిల్లా అధ్యక్షులు సంధ్య, స్కావెంజర్ జిల్లా కార్యదర్శి మల్లేష్, మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి రాధా అధ్యక్షురాలు గోదావరి, బీడీ సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నాగరాజు, సంత్, వ్యవసాయం సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం.నూతన్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూరు తిరుపతి.సంఘం జిల్లా కార్యదర్శి నాగేలి. నర్సయ్య, తెలంగాణ ఆదివాసి గ్రహణ జిల్లా కార్యదర్శి తొడసం. శంభు, నాయకులు శ్రీనివాస్, సంతోష్, సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఎలక్షన్ మ్యాపింగ్ డాటాను ఎబి ఎల్ వో లాగిన్ యందు ఓటర్లను ఎలా యాడ్ చేయాలి

**లక్ష్మణ చాంద, నవంబర్11 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున ఎలక్షన్ మ్యాపింగ్ డాటాను బి ఎల్ ఓ లాగిన్ యందు ఓటర్లను ఎలా యాడ్ చేయాలి. 2002 ఓటర్ లిస్టు తో పోల్చుకొని ఎలా మ్యాపింగ్ చేయాలి. అనే విషయాల గురించి బి ఎల్ వో లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, డిప్యూటీ తహసిల్దార్ బాబు సింగ్, మండల సూపర్వైజర్ నరేందర్, మహేందర్, నరేష్ పాల్గొని బిఎల్ వోల కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆదిలాబాద్ కు చేరుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జిల్లా పర్యట నలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని సా త్నాల వసతి గృహానికి చేరు కున్నారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ కమిషన్ చైర్మన్కు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలకు మం జూరైన పనులను వేగంగా పూ ర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా సూచించారు. మంగళ వారం సాయంత్రం కలెక్టరేట్ స మావేశ మందిరంలో ఆదిలా బాద్ అర్బన్, రూరల్, మావ ల,ఇచ్చోడ మండలాల్లోని పా ఠశాలల్లో జరుగుతున్న మౌలిక వసతుల పనులపై ఆయన మొదటి దశ సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో వి ద్యుత్ కనెక్షన్లు, త్రాగునీరు, మ రుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, ఎల్ పి జి కనెక్షన్లు, ప్రహరీ గోడలు, పెండింగ్ పనులు, తరగతి గ దుల మరమ్మత్తులు తదితర అంశాల పురోగతిని పాఠశాల ల వారీగా కలెక్టర్ సమీక్షించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో స మగ్ర మౌలిక సదుపాయాలు ఉండటం విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెరుగుదల కు కీలకమని పేర్కొన్నారు. ఇ ప్పటికే అనేక పనులకు నిధు లు విడుదలైనందున వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదే శించారు. ఏంఈఓలు, హెడ్ మాస్టర్లు, ఇంజనీరింగ్ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తే నిర్ణీత గడువులో పూర్తవు తాయని తెలిపారు. పాఠశాల లలో మరుగుదొడ్లు, త్రాగు నీ రు, మిషన్ భగీరథ కనెక్షన్లు,ప్ర హరీ గోడలు, కిచెన్ షెడ్లు,



త రగతి గదుల మరమ్మత్తు వం టి ప్రాథమిక సౌకర్యాల విష యంలో నిర్లక్ష్యం జరిగితే సం బంధిత అధికారులపై కఠిన చ ర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చ రించారు. పాఠశాలల పర్య వేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించి పురోగతి నివేదిక లు సమర్పించాలని సూచిం చారు. పనుల నాణ్యత పై కఠి న పర్యవేక్షణతోపాటు లోపా లను వెంటనే సరిచేయాలని ఆ దేశించారు. ప్రతి పాఠశాలకు సంబంధించిన పనుల రికార్డు ను నిరంతరం నవీకరించాలి అన్నారు. ఈ సమావేశంలో ఐ టిడిఏ పిఓ యువరాజ్ మర్మా ట్, అదనపు కలెక్టర్, జిల్లా వి ద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏం ఈఓలు, ప్రధానోపాధ్యా యులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, కోఆర్డినేటర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందెశ్రీకి మంచిర్యాల పట్టణ వాకర్స్ ఘన నివాళి!

**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వీర తెలంగాణ ప్రజా సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన కళామూర్తిగా అందెశ్రీ కలకాలం నిలిచి ఉంటాడని వక్తలు ఘన నివాళు లర్పించారు. మంగళవారం మంచిర్యాల పట్టణం లోని రాముని చెరువు కట్ట వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో అందెశ్రీ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. బడి చదువుకు నోచుకోని అందె ఎల్లన్న.. ప్రజలందరినీ కదిలించే కవిత్వం రాసి యూనివర్సిటీల నుండే డిగ్రీలు పొందాడని, "కాయ కష్టం తెలిసినోడే కదిలించగలిగే కవిత్వం రాయగలడన"నానుడికి అందెశ్రీ ప్రబల ఉదాహరణ అన్నారు.అందెశ్రీ కొనసా గించిన ప్రజా సంస్కృతి సంప్రదాయాన్ని తెలంగాణ బిడ్డలు దృఢంగా నిలబెట్టాలని వారు ఆకాంక్షించారు. అందె శ్రీ చిత్రపటం పై పూలుచల్లి సభికులు నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో రాముని చెరువు కట్ట వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, అధ్యక్షులు మొగిలి తిరుపతి, ప్రముఖ రచయిత అల్లం రాజయ్య, రాధేశ్యామ్, విజయ్ కుమార్, రంగు రాజేశం, షబ్బీర్ పాష, కైలాసం, అక్కల చంద్రమౌళి, కామెల్ల జయరావు, నీరటి రాజన్న, పాటి రాజు, చంద్రయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు

# కుల దురహంకార హత్యపై రెడ్ స్టార్ ఆగ్రహం

**శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**

**ఆసిఫాబాద్ నవంబర్ 11 ప్రజా జ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకున్న కుల దురహంకార హత్యపై సిపిఐ(ఎం.ఎల్) రెడ్ స్టార్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 9 నెలల నిండు గర్భిణీ అయిన ఆదివాసి గిరిజన మహిళ తలండి శ్రావణి(21)ను దారుణంగా హత్య చేసిన ఘటన మానవత్వాన్ని మింగేసిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. రెడ్ స్టార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. సైదయ్య, జిల్లా కార్యదర్శి గొగ్గర్ల తిరుపతి సంయుక్తంగా మంగళవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు. దహెగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన శ్రావణి, అదే గ్రామానికి చెందిన శేఖర్‌ను ప్రేమించి గత ఏడాది అక్టోబర్ 9న కులాంతర వివాహం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కులం తక్కువని భావించి, ఆ వివాహాన్ని శేఖర్ తండ్రి సత్తయ్య అంగీకరించలేదని తెలిపారు. ఆ కులదురహంకారమే శ్రావణి హత్యకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 18న ఇంట్లో ఒంటరిగా ఉన్న శ్రావణిపై సత్తయ్య, కుమార్, కవిత దాడి చేసి కత్తులు, గొడ్డళ్లతో దారుణంగా హత్య చేసినట్లు ఆరోపించారు. గర్భంలో ఉన్న పసిబిడ్డను కూడా హతమార్చడం అమానుషమని వ్యాఖ్యానించారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని, శ్రావణి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా మరియు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళలపై జరుగుతున్న హత్యలు, అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రెడ్ స్టార్ నాయకుడు డిమాండ్ చేశారు.





# పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం విరాళంగా భూమి

**దాత ఆత్రం లేతుబాయి దంప తులను సన్మానించిన జిల్లా క లెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** పక్కన కొద్దిగా తన భూమిని కబ్జా చేసు కున్నారంటే కత్తులు నూరే నేటి సమాజంలో ఒక దాత ఏకంగా తనకున్న వ్యవ సాయ భూమిని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం దానం చేసి ఆ దర్శంగా నిలిచారు. ఆదిలాబా ద్ జిల్లా సాత్నాల మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన ఆత్రం లేతు బాయి భర్త జంగు, సామాజిక సేవా స్ఫూర్తితో, త న 3 ఎకరాల భూమి (సర్వే నం.18/2/10)లోని ఒక ఎక రం భూమిని 10 మంది ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్ల ని ర్మాణం కోసం స్వచ్ఛందంగా వి రాళంగా ఇచ్చారు. ఈ సంద ర్భంలో మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆత్రం లేతు బాయి దంపతులను శాలువా తో సన్మానించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి స్వచ్ఛంద సహకారా లు సమాజ అభ్యున్నతి కోసం గొప్ప ఉదాహరణలని, ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని తెలి పారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్ర వంతి, తహసిల్దార్ రామారా వు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య ను అందించాలి

**ఉట్నూర్ ఐటిడిఏ పిఓ యువ రాజు మర్మాట్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసి స్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూ ర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సం స్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని కొలం గిరిజన ఆశ్రమ బాలురు పాఠ శాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భో జనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భం గా ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ విద్యారంగ బలోపేతం దిశ గా ప్రభుత్వం అనేక చర్యలు చే పడుతుందని, ప్రభుత్వ పాఠశా లలు, సంక్షేమ వసతి గృహాల లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమై న విద్య అందించడం జరుగు తుందని తెలిపారు. విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోష క విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమి న్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జె క్టుల వారీగా విద్యార్థులకు అర్థ మయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మ లేరియా వంటి వ్యాధులు ప్రబ లకుండా జాగ్రత్త చర్యలు తీసు కోవాలని, వసతి గృహ పరిస రాలలో నీరు నిల్వ ఉండకుం డా నిత్యం పారిశుధ్య కార్యక్ర మాలు చేపట్టాలని తెలిపారు. చలికాలం నేపథ్యంలో కప్పుకో వడానికి శాలువలు, స్నానానికి వేడి నీళ్లు అందుబాటులో ఉం డేలా చూడాలని తెలిపారు. ఆ ర్వో ప్లాంట్ పనితీరును పరిశీ లించారు.ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరు గుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగి న జాగ్రత్తలు తీసుకోవాలని తె లిపారు. అనంతరం తరగతి గ దిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్ర శ్నలు అడిగి విద్యార్థుల అభ్యా సన సామర్థ్యాలను పరిశీలిం చారు. ప్రతి విద్యార్థికి చదవ డం,రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చిరస్మరణీయం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**




**కొమరం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 11 ప్రజా జ్యోతి :** విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి, మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాలను పురస్కరించుకొని కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, మైనారిటీ ప్రతినిధులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో విద్యాశాఖ మంత్రిగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని, విద్యారంగంలో అమలు చేసిన సంస్కరణలతో భారతరత్న పొందారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆజాద్ హయాంలో ఎన్నో ఐ ఐ టి లు, విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యాలయాలు ఏర్పాటు చేశారని, బాలిక విద్యను ప్రోత్సహించి బాలికలు విద్యారంగంలో రాణించాలని ఆకాంక్షించారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ ఎన్నో నవలలు, వ్యాసాలు రాశారని, ఆజాద్ స్ఫూర్తితో జిల్లాలో మైనారిటీ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, మైనారిటీ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు మౌలిక వసతులు, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంఘాల ప్రతినిధులు విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, ఆసిఫాబాద్ తహసిల్దార్ రియాజ్ అలీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు ఫయాజ్, రహమాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్




**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. మంగళవారం వీటి పరిధిలోని గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్సెట్టిపేట, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నాకబంది నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా లతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు.

# ధర్మ పోరాట దీక్షను విజయవంతం చేయండి

## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్

**ఆసిఫాబాద్ నవంబర్ 11 ప్రజా జ్యోతి:** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు న్యాయం జరిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు "అష్టాంగ ఆందోళనలు" కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 13-(గురువారం)న జిల్లా వ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మన జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ దీక్ష కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, రైతు విభాగం అధ్యక్షులు వైరాగాడే మారుతీ, బీసీ నాయకులు కోట వెంకన్న, సిరికొండ సాయి కృష్ణ, శెండే నాందేవ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందేశ్రీ కు నివాళులు.

**జన్నారం,నవంబర్11(ప్రజాజ్యోతి):** రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ప్రజాకవి అందేశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ కవి,ప్రజాకవి అందేశ్రీ మరణం తీరని లోటు అనే ఆవేదన వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ పాట ద్వారా తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అందేశ్రీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థి, విద్యార్థునులు పాల్గొన్నారు



# నేడు ఆదిలాబాద్‌లో ఐక్యతా మార్చ్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నేడు ఐక్యత మార్చ్ నిర్వహించనున్నారు. నేడు ఉదయం 6:30 గంటల కు "మై భారత్" ఆధ్వర్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఐక్యత మార్చ్ నిర్వహించ నున్నారు. పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి రెవెన్యూ గార్డెన్స్ వరకు నిర్వ హించనున్న ఈ మార్చ్ లో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా అధి కారులు కోరారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎం పీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, జిల్లా కలెక్టర్ సహా పలువురు పాల్గొననున్నారు.

# రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

**రైతు సమస్యల పై దశల వారీ గా ఆందోళనలు**

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** అన్నదాతలకు అండగా నిలవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమాన్ని పూర్తిగా విడిచిపెట్టాయని, తేమ నిబంధన లు, కొనుగోళ్లలో పరిమితిని వి ధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మాజీమంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మండిపడ్డారు. మంగళవారం స్థానిక పార్టీ కా ర్యాలయంలో మాజీ మంత్రి ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజ కీయ పార్టీలు, రైతు సంఘం నాయకులతో సమావేశ మ య్యారు. ఈ సందర్భంగా పం ట కొనుగోళ్లలో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు, వాటి సాధనకు చేపట్టవలసిన భవి ష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జో గురామన్న మాట్లాడుతూ తే మ నిబంధనలతో రైతులు పం టను అమ్మే పరిస్థితి లేదని, జి ల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నిబంధన లు సడలించాల్సిన అవసర ముందన్నారు. ఎకరానికి ఏడు క్వింటాళ్ల పరిమితిని తెచ్చి మ రింత ఇబ్బందులకు గురి చేస్తు న్నారని అన్నారు. పంటను అ మ్ముకునేందుకు అన్నదాత నా నా ఇబ్బందులు పడుతుంటే స్థానిక ప్రజా ప్రతినిధులు కనీ సం స్పందించకపోవడం శోచనీ యమన్నారు. వేలిముద్ర నిబం ధనను తొలగించడంతో పాటు, ఓటిపి నిబంధనతో సోయాల ను కొనుగోలు చేసేందుకు కృషి చేయాలి అన్నారు, రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి తరపున నిలబడతామని, రై తు సంఘాలు, అఖిల పక్ష నేత లతో కలిసి భవిష్యత్ కార్యాచ రణను రూపొందిస్తున్నట్లు వెల్ల డించారు. ఈ కార్యక్ర మంలో విజ్జగిరి నారాయణ,దర్శనాల మల్లేష్, సిర్రా దేవేందర్,వెంకట నారాయణ, బమాన్ జగన్ సింగ్, రత్నపురి రమేష్, అగ్గి మల్ల గణేష్, బండి దత్తాత్రి, కొండ రమేష్, లోకారి పోశెట్టి, దారట్ల కిష్టు,గోవర్ధన్ యాదవ్, చిలుక దేవి దాస్,కేమ లక్ష్మణ్ గంగ్రత్ రమేష్,సెవ్వ జగదీష్ అప్పం గంగయ్య,కనక రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేలుడు పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి వెంకన్న



**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ఢిల్లీ లోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు సంఘటన పై సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్‌లో జరిగిన పేలుడు వార్త విని షాక్‌కి గురయ్యానని, తీవ్రంగా బాధపడ్డానని, ఈ విషాదకర ఘటనలో అమాయకులైన పలువురు మరణించినట్లు వచ్చిన నివేదిక నిజంగా హృదయ విదారకమని అన్నారు .బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని , గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు



# కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**లక్షెట్టిపేట, నవంబర్ 11(ప్రజా జ్యోతి):** కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదింటి మహిళకు పెండ్లి భారం కావద్దని, ప్రభుత్వంకు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ లబ్దిదారులను మరచిపోవడం లేదన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నేతృత్వంలో అన్ని వర్గాల లబ్దిదారులకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాది పేదల ప్రభుత్వం అని, మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని చూపుతున్నామని వివరించారు. అనంతరం పలువురు లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరీఫ్, మండల అధ్యక్షులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు,తహసీల్దార్ దిలీప్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని....

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం.**

**చింతలమానేపల్లి:నవంబర్ 11,(ప్రజాజ్యోతి) ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గేర్రే గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళా శ్రావణి (పర్ధాన్ )కుల దురహంకార హత్యకు గురైన తలండి శ్రావణికుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ పెంచికల్ పేట్ మండల తహసీల్దార్ కార్యాలయం లో ప్రజా సంఘల ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తహసీల్దార్ జి తిరుపతి కి వినతి పత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శ్రావణితో పాటు కడుపులో ఉన్న పాప కూడా హత్యకు గురయ్యారు. రెండు హత్యలకు సంబంధించిన కేసులు పెట్టాలని శ్రావణి భర్త అయిన శేఖర్ పాత్ర ఉంది వెంటనే అరెస్ట్ చేయాలని వెంటనే జిల్లా కలెక్టర్ గెర్రె గ్రామాన్ని సందర్శించాలని గెర్రె గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని శ్రావణి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఎస్సీ -ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలనీ శ్రావణి కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని ఆమె కుటుంబానికి 5 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని కుల దురహంకార ఆగడాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా అధికారులు నిర్వహించాలని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆదివాసి సంఘం నాయకులు అశోక్, డి బక్కన్న, శంకర్, అంజన్న దత్తు, చంద్రకళ, శ్రీకాంత్, కరుణాకర్, శ్రీనివాస్, అనిల్, పోషం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025 సంబంధిత గోడ ప్రతుల ఆవిష్కరణ

**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి):** వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు: మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ అధ్యక్షులు. ఎన్ వెంకటేస్వర్ రావ్, ప్రదాన కార్యదర్శి. ఈ .మహేందర్ రాజు, గౌరవ సలహాదారు రాళ్ళబండి రాజన్న, కార్యవర్గ సబ్యులు రమేష్ రెడ్డి, ప్రభాకర్, రవీందర్రావు ఆ రాజిరెడ్డి, బిక్రిష్ణ ,నారాయణ, హనుమంతరావు పోచయ్య రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ జగ్గారావు ,బాపురావు, భాస్కరరావు,రాజయ్య, మల్లేశం, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య, లింగమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్, దుర్గం రాజేశం గౌడ్, ఎల్.ప్రేమ్ రావు,సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# సి.ఎఫ్.ఎల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత,సైబర్ క్రైమ్ మరియు ఎం.ఎస్.ఎం, పై అవగాహన సదస్సు

- డబ్బు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలి సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ కమలాకర్, భూమన్న

**సిర్పూర్ (టి) నవంబర్ 11, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలం పోతాగూడ గ్రామంలో మావల సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ క్రైమ్, ఎమ్.ఎస్.ఏం.ఈ పైన అవగాహన కార్యక్రమం కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న లు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎస్బిఐ సౌజన్యంతో విడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్ల మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫోన్లకు మెసేజ్ లకు స్పందించవద్దని, బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాలు ఓటీపీ లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. మొబైల్ కి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు ఒకవేళ మీరు మోసపోయారని ఎలాంటి అనుమానం వచ్చినా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని, బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక ఖర్చులకు అనుగుణంగా బడ్జెట్ ప్రణాళిక రూపొందించుకొని డబ్బులు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భీమా చేసుకోవడం ద్వారా కుటుంబాలకు భీమా ఉంటుందని





అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు స్వయం ఉపాధి పొందవచ్చు అన్నారు. ఉట్నూరులోని ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత, వసతి భోజన సౌకర్యంతో శిక్షణ ఇస్తున్నారని, అర్హులు, ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్క్లెమ్డ్ డిపాజిట్ కు సంబంధించి ఎవరైనా డిపాజిటర్లు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు నిబంధనల ప్రకారం బ్యాంకు ద్వారా వచ్చే లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిపిఎం మణికంత, గ్రామస్తులు మారుతి, కన్నీరం, శ్రీనివాస్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా సంసిద్ధం

పలు విషయాలపై మాట్లడారు. అగతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా, నిర్మాణాత్మక సూచనలతో, సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ జాన్నారు .కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని, కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు, అధికారులకు ఛార్జీషీట్లు జారీ అయిన పక్షంలో నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ లు సూచించిన అనేక సమస్యలపై, సూచనలపై సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు.గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేక పోయామని, త్వరలో జరగనున్న సుమారు 100కు పైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందని, కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని, అధికారులు గానీ కార్మికులు గానీ షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని, ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతర రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి



ఫలితాలు ఇచ్చాయని, సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. బొగ్గు మార్కెట్లో నిలబడటానికి, వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని, కార్మికుల్ని చైతన్య పరచాలని సిఎండి పిలుపునిచ్చారు. కేవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని, ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్న కాలంలో మంచి డిమాండ్ ఉండబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు. అంతర్జాతీయంగా ఐదు దేశాలకు సింగరేణి... దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ తెలిపారు. సింగరేణి సంస్థ అమలు జరిపిన రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని సంస్థల్లోనూ అమలు జరపాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు. అధికారులకు సంబంధించిన పీఆర్పీ విషయంలోనూ త్వరలో సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతోపన్యాసం చేయగా, డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుమలరావులు వివిధ అంశాలపై మాట్లాడారు. జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం శ్రీమతి కవితా నాయుడు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.



# భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్

**నస్పూర్,నవంబర్ 11, ప్రజా జ్యోతి :** భారత తొలి విద్యాశాఖ మంత్రిగా వినూత్న సంస్కరణలతో విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆజాద్ హయాంలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని, బాలిక విద్యను ప్రోత్సహించారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు, సంక్షేమం, సంస్థాభివృద్ధికి కృషి చేయాలి

- ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్
- సింగరేణి భవన్‌లో 38వ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (జేసిసి ) సమావేశం

**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి) :**సింగరేణి కార్మికుల సమస్యలు, సంక్షేమం, మరియు సంస్థాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను పరిస్కరించాల్ని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఇతర ప్రతినిధులు కోరారు . సింగరేణి భవన్‌లో మంగళవారం జరిగిన 38వ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (జేసిసి ) సమావేశం లో పాల్గొని పలు విషయాలను ఐఎన్టియుసి ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తో పాటు యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, శంకర్ రావ్ పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలను ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ వివరించారు .సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల సాధనకు ప్రణాళిక రూపొందించి వెంటనే అమలు చేయడం, కోల్ ఇండియా , సింగరేణి అధికారుల వలె, పెర్క్స్‌పై కట్టిన ఆదాయపన్నును యాజమాన్యమే భరించేలా చర్యలు చేపట్టాలని , మారుపేర్ల మార్పు %ఽ% విజిలెన్స్ సమస్యలను వెంటనే



పరిష్కరించాలని చర్చించారు.సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడం. మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు చేయడం, అన్ని గనుల్లో విశ్రాంతి షెల్టర్లు ఏర్పాటు చేసి, కార్మికుల సామాన్ల భద్రత కోసం లాకర్లతో కూడిన అల్మారీలను నిర్మించడం లాంటి వాణి అన్నారు .అలాగే డిజిగ్నేషన్ లలో మార్పుల్లో సెక్యూరిటీ గార్డ్ నుంచి సెక్యూరిటీ కానిస్టేబుల్ గా ,స్టాఫ్ నర్స్ నుంచి జూనియర్ నర్సింగ్ ఆఫీసర్ గా , సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ నుంచి చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ గా ,ల్యాబ్ టెక్నీషియన్ నుంచి జూనియర్,సీనియర్,చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ గా ,ఫిట్టర్/ఎలక్ట్రీషియన్ నుంచి జూనియర్ నుంచి సీనియర్ టెక్నీషియన్ గా జనరల్ మజ్దూర్ నుంచి జనరల్ అసిస్టెంట్ గా, బదిలీ వర్కర్ నుంచి జనరల్ అసిస్టెంట్ (ట్రైనీ) గా ,శాంప్లింగ్ మజ్దూర్ నుంచి ల్యాబ్ అసిస్టెంట్ గా సిఐఎల్ నిబంధనలకు అనుగుణంగా మార్చాలని కోరామన్నారు .

ప్రొమోషన్ పాలసీ , క్యాడర్ స్కీమ్ పునర్నిర్మాణం లో సర్వే స్టాఫ్, కెమిస్టులు, అటవీ విభాగం ఉద్యోగులు, పారా మెడికల్ స్టాఫ్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్లు, మెల్టర్స్, క్లర్క్స్, ఎస్ పి సి స్టాఫ్, ఎం వి డ్రైవర్లకు పూర్తి స్థాయి క్యాడర్ స్కీమ్ , ప్రమోషన్ పాలసీ అమలు, డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరో అవకాశం కల్పించటం, ఎన్ -1 విధానం రద్దు చేయడం, . కార్పొరేట్ మెడికల్ బోర్డు వద్ద అన్ఫిట్ కానీ ఉద్యోగులకు మరోసారి మెడికల్ బోర్డుకు హాజరయ్యే అవకాశం ఇవ్వడం, సింగరేణి వ్యాప్తంగా ఖాళీలను ఇంటర్నల్ అభ్యర్థులచే భర్తీ చేయడం అని తెలిపారు . ఈ సమావేశం ముగింపులో యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉత్పత్తి , ఉత్పాదక రక్షణపై యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకునేలా యాజమాన్యం మరియు ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయి.

✦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**లక్షెట్టిపేట,నవంబర్(ప్రజాజ్యోతి):** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తూ సామాజిక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయని, జ్ఞాపక శక్తి కూడా బాగుంటుందని, స్నేహభావం పెంపొందుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. క్రీడలతో చదువులో ఏకాగ్రత పెరుగుతుందని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి




నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2025-26 ఏడాదికి మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడంతో విద్యార్థులు పోటీలలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు. ఈ పోటీలలో జిల్లాలోని గుడిపేట బాలుర జట్టు మొదటి బహుమతి, నిర్మల్ జిల్లా బాలుర జట్టు ద్వితీయ బహుమతి గెలుపొందారని తెలిపారు. విద్యార్థులు చదువులో సైతం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళ ఆర్థిక అభివృద్ధి పై సమావేశం

**జైపూర్: నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** జైపూర్ కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో మంగళవారం సీనియర్ సిఆర్పీల ఆధ్వర్యంలో రెండోవ రోజు సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహా లక్ష్మి సమాఖ్య అధ్యక్షుడు మాలతి పాల్గొన్నారు. మహిళ సంఘాల సభ్యులకు మహిళ ఆర్థిక అభివృద్ధి పై పలు సూచనలు చేశారు. అనంతరం మహిళకు క్విజ్,ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సంతోష్,పంజాల ప్రకాష్,సిసిలు శంకర్,యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ,11,నవంబర్ (ప్రజాజ్యోతి):** ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ లతో కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో 520 ప్రమాద భీమా పాలసీ తీసుకున్నారని, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. తపాలా కార్యాలయం, టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు




అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని, ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా, పి.ఎం.జె.జె.బి.వై., సుకన్య ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పివిఎస్ ఎన్ కుమారి, ఐటిఐ. ప్రిన్సిపాల్ వై.రమేష్. పోస్టల్ మేనేజర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా జీవితంలో భాగం కావాలి - జీఎం రాధాకృష్ణ..




**మందమర్రి, నవంబర్ 11(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలో మిషన్ హెల్తీ సింగరేణి, ప్రాచీన యోగ దినచర్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ .రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు మిషన్ హెల్తీ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన యొక్క కుటుంబం బాగుంటుందని, కుటుంబం బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి అందరూ కృషి చేసిన వాళ్ళం అవుతామని అన్నారు. మన ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవడం నేటి యువత పై ఆధారపడి ఉందని అన్నారు. శారీరక శ్రమ, ఆటలతో పాటు యోగాను కూడా జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ శిక్షకులు హైదరాబాద్ నుండి వచ్చిన శివ చంద్ర 15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రాచీన యోగా యొక్క వివరాలు మరియు నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆహారపు అలవాట్లను సింగరేణి ఉద్యోగులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. చెప్పిన ప్రతి ఒక్క విషయాన్ని సింగరేణి ఉద్యోగులు తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.లలిత్ ప్రసాద్, ఏ.ఐ టి.యు.సి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, టి శ్రీధర్ జీవీటీసీ మేనేజర్, జీవీటీసీ శిక్షకులు అశోక్, డి.వై పి.ఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, యోగ మాస్టర్ షణ్ముఖ శివచంద్ర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భారత మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

**సిర్పూర్ (టి) నవంబర్ 11, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపా ల్ శ్రీదేవి సిబ్బంది విద్యార్థులతో కలిసి మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటాని కి నివాళులు అర్పించి డిగ్రీ కళాశా ల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ! అబుల్ కలాం విద్యా రంగంతో పాటు అనేక రంగాలలో అనేక విధాలుగా మన దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ విద్యార్థులు వారు చూపిన బాట లో నడిచి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని తమ జీవితాలను బాగు పరచుకోవా లని సూచించారు. అబుల్ కలాం మన దేశానికి అనేక విధాలుగా చేసిన సేవలను చాలా విపులంగా వివరించారు. అబుల్ కలామ్ సేవ లను స్మరించుకుంటూ ఆయన సేవలకు గుర్తుగానే ఆయన పేరు మీద మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివ ర్సిటీని స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహ, కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్, లెక్చరర్లు శారద,రాజేశ్వర్, వెంకటేశ్వర్,వెంకటేశం,రోజ్ మేరీ, కృష్ణవేణి, నాన్ టీచింగ్ స్టాఫ్ సత్యనారాయణ,రజిత, ముకుంద్,కిష్టయ్య,సిరాజ్,లక్ష్మీ భాస్కర్, పాల్గొన్నారు.




# కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు

**దండేపల్లి,నవంబర్ 11(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఇప్పటినుండి కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య పేర్కొన్నారు.. ఆయన మంగళవారం వెలగనూరు ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఎస్ఏ 1 పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలించారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న తీరు పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు సరుకులు వాడాలన్నారు. ఆయన వెంట ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజన్న ఉన్నారు .

# నా భూమి ఎక్కడ వేరే వారికి పట్టా అవుతోందో!సామాన్య ప్రజలు బెంబేలు




**వాంకిడి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం గోయగాం గ్రామంలో ప్రభుత్వ భూముల దోపిడీ వెలుగులోకి వచ్చింది. నేషనల్ హైవే పక్కన ఉన్న ఈ భూములు కోట్ల రూపాయల విలువ కలిగి ఉండగా,కొంతమంది ప్రభావశీలులు వాటిని కబ్జా చేసుకుని హోటల్ నిర్మించి నడుపుతున్నారనే వార్త స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది.సాధారణ ప్రజలు చిన్నపాటి షెడ్ వేస్తే వెంటనే నోటీసులు జారీ చేసే రెవెన్యూ అధికారులు, ఈ భూమిపై జరుగుతున్న స్పష్టమైన చట్ట ఉల్లంఘనపై మాత్రం కళ్ళు మూసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల సమాచారం మేరకు గోయగాం గ్రామ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూమి విలువ ఎకరాకు 50 నుండి 60 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. అంత విలువైన భూమిని ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమించి, దాబా హోటల్ నడపడం చట్టానికి విరుద్ధమైన చర్య అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఈ కబ్జా దందా రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, వాంకిడి తహసీల్దార్ కార్యాలయం, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆర్డీఓ కార్యాలయాలు ఏవీ స్పందించకపోవడం, ఈ వ్యవహారంలో ఉన్న కుమ్మక్కు, మౌన అవినీతిని స్పష్టంగా చూపిస్తోందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మామూల్ మత్తులో కబ్జాదారులకు సహకరిస్తున్నారా?" అనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమి రికార్డుల్లో ఈ స్థలం స్థితి ఏమిటి? అనుమతి లేకుండా ఇంత పెద్ద స్థాయిలో నిర్మాణం ఎలా జరిగింది? నేషనల్ హైవే పక్కన అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఆర్డీఓ,తహసీల్దార్ ఎక్కడ? భూమి కబ్జాకు కారణమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ప్రజలు కలెక్టర్ స్థాయిలో తక్షణమే విచారణ జరిపి, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యం చూపిస్తే, ప్రజలే రక్షకులుగా మారాల్సిన సమయం వచ్చిందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఇది ఒక్క సంఘటన కాదు ప్రభుత్వ ఆస్తులు మాఫియాల చేతుల్లోకి ఎలా జారిపోతున్నాయో చెప్పే స్పష్టమైన ఉదాహరణ ఇది. రెవెన్యూ శాఖ మౌనమే కొనసాగితే ప్రజా ఉద్యమాలు తలెత్తడం తప్పదని గ్రామస్తులు హెచ్చరించారు.ఇటీవల వాంకిడి మండల ఖమనా గ్రామానికి లోబడే విమల తన మూడు ఎకరాల భూమి కబ్జాకు గురైందని వాపోయింది. ఎమ్మార్వో కవిత వేరే వారికి అక్రమంగా పట్టచేశారని ఆరోపించింది.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాధితురాలు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని తహసీల్దార్ కవితను నిలదీసింది బాధితురాలు బాధితులకు మద్దతుగా తాజామాజీ ఎంపిటిసి ప్రవీణ్, మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్,మాజీ సర్పంచ్ తుకారం మద్దతుగా నిలిచారు. బాధితులు గోడును వెళ్లబోసుకున్నారు. మూడు ఎకరాల భూమిని అక్రమంగా తెలియకుండా వేరే వారికి పట్టా చేసి ఇచ్చారని ఆరోపించారు. కాగ బాధిత మహిళ విమల కన్నీరుమున్నీరుగా విలపించారు. ఉన్న భూమిని లాగేసు కున్నారని గుండెలు బాదుకున్నారు. అక్కడే మీడియా వ్యక్తులు సైతం బాధిత విమల బాధ పడిన సన్నివేశం పలువురిని, స్థానికులను కలచివేసింది.న్యాయం చేయాలని తన భూమిని తనకు పట్టా కావాలని వేడుకున్నారు. కన్నీటి పర్యంతం అయ్యారు. బాధితులు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లింపులు జరిగినట్లు ఆరోపించారు. వాంకిడిలో చాలా వరకు బాధితులు వెలుగు లోకి రావాల్సి ఉందని ఈ సంఘటన తర్వాత మరికొందరు బాధితులు నివ్వెర బోతున్నారు. మరిన్ని వివరాలు శీర్షిక రెండోభాగంలో పూర్తిగా తెలియాల్సి ఉంది.తనకు కుమార్తె ఒక్కతే అని కొడుకులు లేరని బాధిత విమల అన్నారు.



# కలమడుగులో నాకాబంది నిర్వహించిన పోలీసులు

**జన్నారం,నవంబర్11(ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించారు.నాకాబంది కార్యక్రమంలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.వాహన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ గొల్లపెల్లి అనూష మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనబడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు.చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** పత్తి రైతుకు ఉరికొయ్యలా త యారైనటువంటి స్లాట్ బుకింగ్ విధానంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారని మాజీ మం త్రి జోగు రామన్న మండిపడ్డా రు. జైనథ్ మండల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రైతు హైదవ్ దీపక్ ఇంట్లో నిలువ చేసుకున్న పత్తి పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న మంగ ళవారం ఆ గ్రామానికి చేరుకొ ని రైతు కుటుంబాన్ని పరామ ర్శించారు. కన్నీటి పర్యంతమై న ఆ రైతుని పరామర్శించి ఆ వేదన వ్యక్తం చేశారు. జోగు రా మన్న మాట్లాడుతూ 50 క్విం టాళ్ల పత్తితోపాటు ఇల్లు పూ ర్తిగా దగ్ధమై 30 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని, రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. స్లా ట్ బుకింగ్ కోసం ఎదురు చూ స్తూ వారం రోజులుగా పత్తి ఇంట్లోనే నిలువ ఉంచు కోవా ల్సి రావడంతో ఈ పరిస్థితి వ చ్చిందని పేర్కొన్నారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా రైతులు ఎప్పటికప్పుడు మార్కెట్ కు రాలేని పరిస్థితి ఉందని, గత్యం తరం లేక ఇంట్లోనే నిల్వ చేసు కోవాల్సిన పరిస్థితి దాపరిం చిందన్నారు. స్థానిక ఎంపీ, ఎ మ్మెల్యే, కలెక్టర్ తక్షణం రైతు ఇంటికి చేరుకొని రైతుకు న్యా యం చేయాలని డిమాండ్ చే శారు. రైతుల విషయంలో రాజ కీయాలు పక్కనపెట్టి రైతు సం క్షేమానికి స్థానిక ఎంపీ, ఎమ్మె ల్యే పాటుపడాలని జోగు రామ న్న సూచించారు. ఈ కార్యక్ర మంలో మార్శెట్టి గోవర్ధన్, లిం గారెడ్డి,గణేష్ యాదవ్,వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సిర్పూర్ కాగజ్నగర్ ప్లాట్ ఫామ్ నెంబర్ 01 రైల్వే బ్రిడ్జి పై గుర్తు తెలియని వృద్ధుని మృత దేహం

- బెల్లంపల్లి నుండి సిర్పూర్ కాగజ్నగర్ వరకు టికెట్ కాగజ్నగర్ నుండి బల్లార్షా వరకు మరో టికెట్ లభ్యం
- ఆరోగ్యం బాగలేక రైలు ఎక్క కుండా రైల్వే న్యూ ఫుడ్ బ్రిడ్జి కింద పడుకొనిమరణించినట్లు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం రైల్వే హెడ్ కానిస్టే బుల్ కే. సురేష్ గౌడ్



**సిర్పూర్(టి) నవంబర్ 11, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ప్లాట్ఫామ్ నంబర్ 01 న్యూ ఫుడ్ రైల్వే ఓవర్ బ్రిడ్ క్రింద పడుకొని గుర్తుతెలియని వృద్ధుడు70.సం" మరణించినట్లు రైల్వే హెడ్ కాని స్టేబుల్, కే.సురేష్ గౌడ్ తెలిపారు. అనంతరం రైల్వే హెడ్ కానిస్టే బుల్ ఒక ప్రకటన విడుదల చేస్తూ వారు తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు సాయంత్రం 6 గంటలకు ముందు ఒక గుర్తు తెలియని మగ వృద్ధుడు వయసు అందాజా 65 నుండి70 సంవత్సరాలు గల వ్యక్తి తేదీ 08 -11-2025 రోజున బెల్లంపల్లి నుండి సిర్పూర్ కాగజ్న గర్ వరకు అదేవిధంగా మరొక జనరల్ టికెట్ తేదీ 10-11-2025 రోజున రాత్రి 9 గంటలకు కాగజ్న గర్ నుండి బల్లర్ష వరకు టికెట్ తీసుకుని,బహుశా ఏదో అనారో గ్యంతో బల్లర్ష వైపు వెళ్లే రైలు బండి ఎక్కక, సిర్పూర్ కాగజ్నగర్ ప్లాట్ఫారం నెంబర్ వన్ పై, న్యూ ఫుట్ ఓవర్ రైల్వే బ్రిడ్జి కింద పడు కొని,మరణించినట్లు తెలిపారు. ఇట్టి వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారా లు లభించలేదని అన్నారు. మృతుడు 3 ఇంచుల తెల్లని గడ్డం, తెల్లని వెంట్రుకలు కలిగి ఉన్నాడని అన్నారు., గోల్డ్ కలర్ లైనింగ్ తెల్లని ఫుల్ షర్ట్, నేవి బ్లూ ప్యాంట్ ధరించి ఉన్నాడని అన్నా అన్నారు.అదేవిధంగారుమృతుని ఎడమ ఛాతిపై పుట్టుమచ్చ మరి యు ఎడమ చాతి పై మంజు అని ఇంగ్లీషులో పచ్చబొట్టు కలదని అన్నారు.మృతదేహాన్ని బంధువు ల సమాచారం కొరకు కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మచ్యూరి గది యందు భద్రపరచడం జరిగిం దని తెలిపారు. గుర్తు తెలియని ఈ వ్యక్తి యొక్క సమాచారం తెలి సినచో ఈ క్రింది చరవాణి నెంబర్ లకు 9948481902,/871265 8596/8712658605 లకు తెలి యజేసి సమాచారం అందించాల ని తెలిపారు.కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్, దర్యాప్తు చేస్తున్నా మని కాగజ్నగర్ రైల్వే హెడ్ కాని స్టేబుల్ కే సురేష్ గౌడ్ తెలిపారు.

# అమరులు అందించిన పోరా ట స్ఫూర్తితో పాలకులు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లపై బలమైన విప్లవ పోరాటా లు తీవ్రతరం చేద్దాం





**సిర్పూర్ (టి) నవంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం గొల్ల కొండ గ్రామం లోని నియోజకవర్గంలోని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ కొమురంభీం కమిటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ మండలం ఏఎల్ కేఎం ఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎండీ చాంద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోని వల్ల కొండ గ్రామం లో మొండన్న స్తూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనం తరం సిపిఐ (ఎంఎల్)న్యూ డెమో క్రసీ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం ఆయుధాన్ని చేతపట్టి సాయిధంగా ముందు నడిచి శత్రువుల తుపాకి తూటాలకు గుండెను ఎదురొడ్డి నిలిచి ఎర్రజెండాకు తమ నెత్తురుతో మరింత ఎరుపెక్కించి రేపటి ఆశయ సాధనకోసం ఈ దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి పీడిత ప్రజల హక్కులకై గొంతెత్తి గర్జించి పీడనపై పిడికిలెత్తి పోరుచేసి అన్యాయాన్ని తరిమి 'మార్క్సిజం లేనినిజం మావో" ఆలోచన వెలుగులో పేదల పక్షాన కొట్లాడి దున్నే వానికి భూమి దక్కాలని భూస్వాములను ఎదిరించి అమ రులైన కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కొల్ల వెంకయ్య, చారు మంజుందర్,పొట్ల రామన ర్సయ్య, నీలం రామచంద్రయ్య లాంటి వారు మరియు జిల్లాలో కామ్రేడ్స్ బావండ్లపల్లి కనకన్న, ఇసాక్ హుస్సేన్, రాజబ్ అలీ, మోండన్న లాంటి ఎందరో విప్లవ వీరులు అమరులయ్యారని వారందరికీ విప్లవ జోహార్లు అర్పించారు.వీరంతా దోపిడి కోటలను కూల్చివేసే, ప్రజాయుద్ధ పంథాలో ప్రజారాజ్య నిర్మాణానికై పూనుకున్న వారని, ఈ వ్యవస్థ మారాలని కోరుకున్నోళ్ళని, అవస్థలు తీరాలని ఆశపడ్డోళ్ళని, శ్రమజీవుల రాజ్యంకై అలుపెరు గని పోరాటపు అరుణ తారలని, దున్నే వానికే భూమి అంటూ గర్జించిన నక్సల్ బరి బిడ్డలని, సొంత ఆస్తి రద్దు కొరకు పోరు చేసి, సాగు కొరకు పోరు చేసి సమసమాజం కోసం సాగి నడిచిన వాళ్ళని కడుపు కాలిన కన్న తల్లుల కడుపులోని పేగులని వీరు ప్రతిఘటన పోరాట అమర వీరుల ని అన్నారు.నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్పొ రేట్ అనుకూల విధానాలను అను సరిస్తూ ఫాసిస్టు పాలనను వేగవం తం చేస్తుందని ప్రభుత్వ రంగాల ను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లను అందలం ఎక్కిస్తుందని దేశ సంప దను ఆదాని అంబానీ లకు కట్ట బెడుతుందని అడవి సంపదను కొల్లగొట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను,అండగా ఉన్న మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్ పేరా హత్యలు చేస్తుం దన్నారు,రాష్ట్రంలో రేవంత్ ప్రభు త్వం ఆరోగ్యారెంటీల పేరుతో ప్రజ లను మోసం చేశారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు వ్యతిరేకంగా అమరులు అందించి న పోరాట స్ఫూర్తితో,వారి ఆశయ సాధనకై బలమైన విప్లవోద్యమాల ను నిర్మించాల్సిన అవసరం ఉంద ని అన్నారు.అందుకు సిద్ధం కావా లని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సంస్మరణ సభలో ఏ ఎల్ కె ఎం ఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న, లచ్చన్న, నాయకులు రమేష్, సత్తన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి వల్లే విద్యావ్యవస్థలో మార్పులు

**ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** జాతీయ సమైక్యత నినాదానికై పోరాడి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి మౌలానా అబుల్ ఆజాద్ అని మాజీ మంత్రి జోగు రామ న్న అన్నారు. కలాం మౌలానా అ బుల్ కలం ఆజాద్ జన్మదిన వేడుకలను బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళ వా రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మం త్రి జోగు రామన్న పాల్గొని పూ లను సమర్పించి ఘన నివాళు లు అర్పించారు. ఆయన త్యా గాలను స్మరించుకున్నారు. అ నంతరం జోగు రామన్న మా ట్లాడుతూ మౌలానా అబుల్ క లాం ఆజాద్ కృషి ఫలితంగా విద్యావ్యవస్థలో గణనీయ మా ర్పులు సాధించగలిగారన్నారు. ప్రతి ఒక్కరికి విద్య అందాలనే దుడ సంకల్పంతో మొట్ట మొ దటి విద్యాశాఖ మంత్రిగా ఆ యన చేసిన కృషి నేటికీ స్ఫూ ర్తిగా నిలుస్తుందని అన్నారు.మ హనీయుల స్ఫూర్తితో వారి ఆ శ యాలను నిజం చేస్తూ బిఆర్ ఎస్ ప్రభుత్వంలో పేద, బడు గు బలహీనవర్గాల పిల్లలకు ఉ న్నతమైన విద్య అందే దిశగా మైనార్టీ గురుకుల తో పాటు వె య్యికి పైగా గురుకులాలను ఏ ర్పాటు చేసిన ఘనత గత మా జీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సాధ్యమైందని అన్నారు. నేడు ప్రతి విద్యార్థిని, విద్యార్థులు, డాక్టర్లు ఇంజనీయర్లుగా, ఉన్న త మైన స్థానాలలో రాణించగ లుగుతున్నారన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు అ జయ్, సాజిదోద్దీన్, యూనిస్ అక్బాని,అన్సర్,మహమ్మద్ జలీల్,ప్రకాష్, దమ్మాపాల్, ప వన్ నాయక్, భూమన్న, జా హుర్ బాయ్, అజెజ్, అయూ బ్, అలం, పేరోజ్, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యల పై ధర్నా పేరుతో నాటకాలు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** మూడు సార్లు కేంద్రంలో అధి కారం లో ఉన్న బీజేపీ నాయ కులు రైతుల సమస్యలను పరి ష్కరించాల్సింది పోయి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉం దని కాంగ్రెస్ నాయకులు డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అ న్నారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యా ల యంలో మీడియా తో మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిచేయలేదని, ధర్నా చేసిన బీజేపీ నాయకు లు ఎన్నికల ముందు ప్రజలకి చ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే తను గెలిస్తే తేమ తో సంబంధం లేకుండా పత్తిని కొనిపిస్తానని, రైతుల కి చ్చిన మాట ఏమైందని ప్రశ్నిం చారు. కేంద్రంలో అధికారంలో కొస్తే నల్లధనం బయటకు తె స్తామని, జన్ ధన్ ఖాతాల్లో ధన్ ధన్ మని డబ్బులు పడ తాయన్న హామీ ఏమైందని వి మర్శించారు. ఇంటికో ఉద్యోగం ఎక్కడ అని ప్రశ్నించారు. కేం ద్రంలో అధికారంలో ఉన్నది త మ పార్టీనే కాదా మరి ఇక్కడి ఎంపీ ఎమ్మెల్యేలు సీసీఐ తో మాట్లాడి ఎందుకు రైతుల స మస్యలు పరి ష్కరించడం లే దని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ తెచ్చి రైతులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని, యాప్ పై రైతులకు కనీస అవ గాహన లేదన్నారు. లక్ష్మీ పూర్ లో స్లాట్ బుక్ కాక ఇంటివద్ద పెట్టుకున్న దాదాపు 60 క్వింటా




ళ్ల పత్తి ప్రమాద వశాత్తు కాలి బూడిదైందన్నారు.తేమ శాతం తో పంట అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మె ల్యే, ఎంపీ ఏం చేస్తున్నారని ప్ర శ్నించారు. మిమ్మల్ని గెలిపించి న పాపానికి పాపం రైతులు క ష్టాలు పడుతున్నారన్నారు. ఎంపీ ఢిల్లీలో కూర్చుని మం త్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలన్నీ అమలు చేసు కుంటూ వస్తుందన్నారు. దీంతో జో గు రామన్న, పాయల్ శంకర్ ఒక్కటే అన్నది రుజువవుతం దన్నారు. జూబ్లిహిల్స్ ఫలితా లతో బీఆర్ఎస్ బీజేపీ ల బ లమెంతో తేలిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా 20 ఏళ్ల వరకు ఢోకా లేదని ధీమా వ్యక్తం చేసారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయ కులు మునిగెల నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి , శ్రీలేఖ, మొయిన్ అహ్మద్, సిరాజ్, తౌసీఫ్ అ హ్మద్, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.